నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 15, ఫిబ్రవరి 2024
పేజీలు: 04




# మేడారం మహాజాతరకు అంకురార్పణ

- మండమెలిగే పండుగ ప్రారంభం
- వన దేవతలకు ఘనంగా పూజలు..

**ములుగు (నేటిఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 14:**

మేడారం మహాజాతరకు అంకురార్పణ జరిగింది. బుధవారం మండమెలిగే పండుగ ప్రారంభంతో ఈ తంతు ప్రారంభమైంది. 'మండ మెలిగే' పండుతో వనదేవతల మహా జాతర ప్రారంభమైనట్లుగా పూజారులు భావిస్తారు. జాతరకు సరిగ్గా వారం ముందు ప్రారంభమైన ఈ మండమెలిగే పండుగ కార్యక్రమంలో భాగంగా జాతర ఉత్సవాల్లో ప్రధాన పూజారి (వడ్డె) నేతృత్వంలోని బృందం మేడారంలోని సమ్మక్క గుడి వద్దకు చేరుకున్నారు. వన దేవతలకు వస్త్రాలు సమర్పించారు. సారలమ్మ పూజారులు పూజలో పాల్గొన్నారు. ముగ్గులు వేసి శక్తిపీఠాన్ని అందగా మిగతా 2లో..





# గిట్టుబాటు ధరకోసం రైతుల అరిగోస



- అవినీతి వ్యాపారులకు కొమ్ముకాస్తున్న వ్యవసాయ అధికారులు
- అచ్చంపేటలో మళ్లీ రైతుల అగ్రహజ్వాలలు, నిరసనలు, రాస్తారోకో
- గిట్టుబాటు ధర కల్పించాలని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన
- ఎస్సై రాములు హామీతో ధర్నా విరమించిన రైతన్నలు
- రైతుల పక్షాన సిపిఎం, సిపిఐ, బిజెపి నేతలు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటిఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 14:**

గత మూడు నాలుగు రోజుల నుండి అచ్చంపేట నియోజకవర్గం లోని రైతులకు సరియైన గిట్టుబాటు ధర కల్పించకపోవడం పట్ల రైతన్నలు ఒక్కసారేగా అగ్రహని లోనై మిగతా 2లో..

# చిన్నాన్నకు చేజారిన రాజ్యసభ



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్**
**(జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి)**

**కాంగ్రెస్ పార్టీ అధిష్టానం** బుధవారం ప్రకటించిన రాజ్యసభ అభ్యర్థుల్లో మాజీ మంత్రి చిన్నన్న పేరు చేజారింది. ఈ దఫా ఎట్టి పరిస్థితుల్లో చిన్నారెడ్డికి రాజ్యసభ సీటు ఖరారు అవుతుందని వనపర్తి నియోజకవర్గంలో ఆయన క్యాడర్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు అధికారిక ప్రకటనే తరువాయి అన్న తరహాలో చిన్నన్న క్యాడర్‌లో జోష్ పెరిగింది. దీనికి తోడు వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిన్నారెడ్డి పేరు చివరి క్షణంలో మార్చినప్పటి నుంచే చిన్నారెడ్డికి రాజ్యసభ మిగతా 2లో..

## ట్రాఫిక్ నిబంధనలను పాటించిన వాహనదారులకు
# చాక్లెట్లు పంపిణీ చేసిన పోలీసులు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 14:**

రోజురోజుకు పట్టణ కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను ఉంచుకొని బుధవారం ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వెళ్తున్న వాహనదారులను గుర్తించి రోడ్ సేఫ్టీ చివరి రోజు మిగతా 2లో..



# గిట్టుబాటు ధరకోసం రైతుల అరిగోస..








(మొదటిపేజీ తరువాయి..)

సంబంధిత వ్యవసాయ మార్కెట్ అధికారు లపై తీవ్ర అగ్రహంతో ముందుకు వెళుతున్నా రు. ఆరుగాల కష్టపడి పండించిన పంటకు సరియైన గిట్టుబాటు ధర కల్పించండి మహాప్ర భో అంటూ నిరసన జ్వాలలు వెల్లువెత్తుతున్నా యి. గత మూడు రోజుల క్రితం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అరుణ శ్రీనివాస్ పై రైతన్నలు అగ్రహంతో అంబేద్కర్ చౌరస్తా వరకు లాక్ కెళ్ళడం జరిగింది. అయినా మార్కెట్ అధికారు లు, దళారి వ్యాపారస్తుల తీరు మారకపోవ డంపై బుధవారం రైతులు, మహిళలు పెద్ద ఎత్తున మార్కెట్ యార్డ్ నుండి లింగాల చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ కూడలి దగ్గరికి నిరసన వ్యక్తం చేస్తూ అక్కడ విషయం తెలుసుకున్న సిపిఐ, సిపిఎం, బిజెపి నేతలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సంద ర్భంగా రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పిం చాలని రైతుల పక్షాన ఆయా పార్టీల నేతలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భం గా పలువురు నేతలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..... రైతుల పక్షాన నిలబడవల సిన ప్రభుత్వం రైతులకు మొండి చెయ్యి చూయిస్తూ సరైన గిట్టుబాటు ధర కల్పించ డంలో పూర్తిగా విఫలమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సంబంధిత అధికారులు పూర్తిగా విఫలం కావడం పట్ల గత నాలుగైదు రోజుల నుండి అచ్చంపేట రైతు మార్కెట్ యార్డులో నిరసన సెగ రోజురోజుకు ఎక్కువ అవుతుందన్నారు. గురువారం మార్కెట్ యార్డుకు 10149 క్వింటాళ్లపల్లి వచ్చింది. 40,596 బస్తాలు పల్లీలు వచ్చాయని మార్కెట్ అధికారులు తెలిపారు. రూ. 7029 గురువారం గరిష్ట ధర పలకగా, కనిష్ట ధర రూ.5015 పలకడం జరిగిందన్నారు. మోడల్ ధర రూ.6380 ఉండగా, గురువారం రోజు మార్కెట్ కు వచ్చిన రైతులు 669 వచ్చారు. మార్కెట్ యార్డులో సరైన గిట్టుబాటు ధర రైతులకు కల్పించకపో వడం పట్ల అధికారులు, రైతులను పిండి పిప్పి చేస్తూ దళారి వ్యాపారులు రాజమౌల్తున్నారని తీవ్రంగా రైతన్నలు, రైతు మహిళలు మండిప డ్డారు. విసుకు చెంది వెసరిన అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా కూడలిలో మరోసారి భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక ఎస్సై రాములు రైతులను ప్రధాన రోడ్డుపై బయటాయించకుండా అనేక ప్రయత్నాలు చేపట్టిన ఫలితం లేకుండా పోయింది. రైతుల అగ్రహానికి గురికావడంతో పోలీసులు మౌనంగా ఉండిపోయారు. దళారి వ్యాపారులకు సంబంధిత ఉన్నతాధికారులు కొమ్ముకాసుండడం పట్ల రైతన్నలకు న్యాయం జరగక ముక్తకంఠంతో ఒకటై రోడ్డు పైకి ఎక్కారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నలు హరిగోశపడుతున్నారని, ఆరు కాలం కష్టపడి పండించిన పల్లి పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నారని పార్టీ నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వాలు, పాలకులు మారిన రైతుల జీవితాలతో దళారి రాజ్యం రాజ్యమేలుతుందని వారు తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులకు ఒక సవాలుగా మారింది. ఎట్టకేలకు వాహనాలను నిలిపివేయ కుండా వేరే మార్గం వెంట పంపించారు. చివ రికి స్థానిక ఎస్ఐ రాములు రైతులకు నచ్చజెప్పి ధర్నా విరమింప చేశారు. తధానంతరం మార్కెట్ యార్డు దగ్గరికి రైతులను తీసుకువెళ్లి వారికి సరైన గిట్టుబాటు ధర కల్పించాలని అధికారులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు దేశ్యనాయక్, మండికారి బాలాజీ, సైదులు, మల్లేష్ లతో పాటు ఆయా గ్రామాల రైతన్నలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మేడారం మహాజాతరకు అంకురార్పణ

(మొదటిపేజీ తరువాయి..)

అలంకరించారు. ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పూజలు రాత్రి కూడా జరిగాయి. గురువారం మేకపోతును బలిచ్చి వన దేవతలకు నైవేద్యంగా సమర్పిస్తారు. సారలమ్మ తల్లి నివాసమైన కన్నెపల్లిలో, గోవిందరాజు కొలువై ఉండే కొండాయిలో, పగిడిద్దరాజు నివాసం పూనుగొండ్లలో కూడా ఇవే తరహా పూజా కార్యక్రమాలను స్థానిక పూజారులు నిర్వహిస్తారు.

## మండ మెలిగె ప్రక్రియలో పూజలు..

ఆదివాసీల ఆరాధ్య దైవాలైన వనదేవతల పూజా స్థలాలు నిరాడంబరమైనవిగా చెప్పాలి. మేడారంలో సమ్మక్క, కన్నెపల్లిలో సారలమ్మల గుళ్లు గతంలో గుడిసెలుగానే ఉండేవి. జాతరకు ముందు ఈ గుడిసెలను కొత్త గడ్డితో కప్పడం ఆనవాయితీ. దీన్నే గుడిమెలిగే కార్యక్రమంగా వ్యవహరిస్తారు. ఈ ప్రక్రియతో జాతర తొలి పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. అయితే ప్రస్తుతం గుడెసెలు లేకున్నా జాతరకు రెండు వారాల ముందు 'గుడి మెలిగె' ప్రక్రియను నిర్వహిస్తున్నారు. జాతరకు సరిగ్గా వారం ముందు దేవతలు ఉండే ఆవరణలను శుద్ధి చేసి ముగ్గులు వేసి శోభాయమానంగా అలంకరించారు. దీన్నే 'మండ మెలిగె' కార్యక్రమంగా చెబుతారు. గుడి మెలిగె, మండ మెలిగె కార్యక్రమాలు తల్లుల వారంగా భావించే బుధవారాల్లో మాత్రమే నిర్వహిస్తారు. 'మండ మెలిగె' తర్వాత మరుసటి రోజున గురువారం మేకను వన దేవతలకు బలి ఇచ్చి పూజారులు (వడ్డె), గ్రామపెద్దలు పండుగ నిర్వహిస్తారు. ఇదే రోజును సమ్మక్క వారంగా భావించి భక్తులు తమ ఇళ్లను శుద్ధి చేసుకుని వనదేవతలకు పూజలు చేయడం సంప్రదాయంగా వస్తోంది.




## ట్రాఫిక్ నిబంధనలను పాటించిన వాహనదారులకు చాక్లెట్ల పంపిణీ చేసిన తొర్రూర్ పోలీసులు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 14:**

రోజురోజుకు పట్టణ కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను ఉంచుకొని బుధవారం ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వెళ్తున్న వాహనదారులను గుర్తించి రోడ్ సేఫ్టీ చివరి రోజు కావడంతో బస్టాండ్ వద్ద వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ సంజీవ్, ఎస్ ఐ కే.జగదీష్ మాట్లాడుతూ.. వాహనదారులు పోలీస్ ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా పోలీసు వారికి సహకరిం చాలని కోరారు.వాహనదారులు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, అలాగే ముగ్గురు సీటర్స్ వెహికల్ పై ప్రయాణం నిషేధితమని,విధిగా ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నాన్నకు చేజారిన రాజ్యసభ..

(మొదటిపేజీ తరువాయి..)

సీటు దక్కుతుందని అధిష్టానం నుంచి సంకేతాలు అందాయని కానీ చిన్నారెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వ నిర్వహణలో భాగస్వామిగా ఉండేందుకు ఇష్టపడడంతో అప్పట్లో కర్ణాటక నుంచి రాజ్యసభకు పంపిస్తారనే ప్రతిపాదన ప్రాచుర్యంలోకి వచ్చింది. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఎమ్మెల్యే కోటా, గవర్నర్ కోటాలో ఏదైనా ఒక దాంట్లో పదవి దక్కుతుందని ఆశించినా అప్పట్లో అవకాశం చేజారిపోయింది. దీంతో ఇటీవల తెరపైకి వచ్చిన రాజ్యసభ సీటు ఖాయంగా దక్కుతుందని అందరూ భావించినా అనూహ్యంగా అధిష్టానం నిర్ణయం మరోలా మార్చుకుంది. దీంతో చిన్నారెడ్డికి రాష్ట్రం నుంచి రాజ్యసభ పదవి చేజారినట్లయింది. కాగా కాంగ్రెస్ క్యాడర్ ఆశిస్తున్న ఒక్కొక్క అవకాశం చేజారి పోతుండడంతో చిన్నన్నకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అయినా ఇస్తారా.. ఇవ్వరా అనే చర్చ ఓ పక్క జరుగుతుండగా మరో పక్క నామినేటెడ్ పదవిని కట్టబెట్టి క్యాబినెట్ హోదా కల్పిస్తారని ప్రచారం మొదలైంది. ఈ రెండు అవకాశాలు తప్పితే చిన్నారెడ్డికి మరో అవకాశం ఉన్నట్లు కనిపించడం లేదని క్యాడర్ లో గుసగుసలు మొదలయ్యాయి. ఏది ఏమైనా లోక్ సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత వచ్చే జూన్ జూలై వరకు చిన్నన్నకు ఏదో ఒక అవకాశం దక్కకపోతే యిక అవకాశాలే ఉండవనే భావన కూడా రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతోంది.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు తప్పదు

- ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్
- మిర్యాలగూడ రూరల్ ఎస్సై సతీష్ వర్మ

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 14:**

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎవరైనా తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదని తెలిపారు.








# సైనికుడు అంటే కోట్లు ఇచ్చిన తిరిగి కొనుక్కోలేని ప్రాణం

- మన జెండా గాలికి ఎగరదు దానిని కాపాడే సైనికుల ఊపిరికి ఎగురుతుంది:
- జి.శంకర్ రాజు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

జాతీయ రహదారి భద్రతా మహోత్సవాల సందర్భంగా, జి. శంకర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో బోయినపల్లి లోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ సిబ్బంధికి రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనం నడిపినందుకు జరిమానా ₹10,000 మరియు / లేదా ఆరు నెలల జైలు శిక్ష. 2023 సంవత్సరంలో మద్యం సేవించి వాహనం నడిపిన సుమారు 18000 మందికి వారి భార్య మరియు తల్లి తండ్రుల సమక్షంలో టిటిఐ బేగంపేట్ లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందాని చెప్పారు. అతి వేగంతో వాహనం నడపటం ప్రమాదకరమాని, వాహనాలు అతి వేగంతో నడపటం ప్రమాదకరమాని అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహారించాలని, మీ రక్షణ కు, ఇతరుల రక్షణకై వాహనాలను జాగ్రత్తగా నడపాలి తెలిపారు. అతి వేగం, ర్యాష్ %ఁ% అజాగ్రత్త డ్రైవింగ్ తో ఇతర వ్యక్తుల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా వాహనాన్ని నడిపితే %=o%. 1000 వరకు జరిమానా కట్టాలని, ఎప్పుడు కూడా వాహనం అతి వేగంతో నడపరాదని చెప్పారు. అందరు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, సైనికుడు అంటే కోట్లు ఇచ్చిన తిరిగి కొనుక్కోలేని ప్రాణం అంతేకాదు మన జెండా గాలికి ఎగరదు, దానిని కాపాడే మీ యొక్క ఊపిరికి ఎగురుతుంది. ఆప్యాయతలు, ప్రేమానురాగాలు, బంధాలు, బంధుత్వాలు అంటే నేను నా ఇల్లే కాదు, నేను నా దేశం అని చాటి చెప్పే దీటైన హృదయం మీది అని అన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 100 మంది సిబ్బంది తో పాటు, ఎయిర్ ఫోర్స్ స్టేషన్ గ్రూప్ కెప్టెన్ మనీష్ కుమార్, చీఫ్ ఇంజినీరింగ్ ఆఫీసర్ ఎస్. శివ కుమార్ మరియు బోయినపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగయ్య, ఎస్.ఐ. విజయకాంత్, కృష్ణ, హెచ్.జి. అధికారి %ఁ% హీరో మోటార్ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా విగ్రహ ప్రతిష్ట

- ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమమంలో మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, జంపన్న ప్రతాప్, మెగా కృష్ణారెడ్డి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ ప్రాంతంలోని బోయినన్ పల్లి బాపూజీనగర్ లో ముత్యాలమ్మ దేవాలయం పునః నిర్మాణం జరిగింది. ఈ నేపథ్యంలో మూడురాజులపాటు నూతన ఆలయ ప్రాంగణంలో జరిగిన నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవ పూజలు, ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమాలను సికింద్రాబాద్ మహంకాళి ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ వేణుమాదవ శర్మ, వేద పండితుల బృందం చేతులమీదుగా అలయ ఛైర్మెన్ జంపన్న ప్రతాప్, ఆలయ ప్రసిడెంట్ దుర్గయ్యల అద్వర్యంలో భక్తి శ్రద్ధలతో బుధవారం కన్నులపండుగ ఉత్సవాల ముంగిపు ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలు, బోనాలతో డప్పు సపుళ్ళుతో, భక్తుల నామస్మరణలతో, వేద పండితులు ప్రత్యేక పూజలు జరిపి ప్రాణప్రతిష్ఠ చేశారు. ఈ కార్యాక్రమంనికి మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకుడు ఈటెల రాజేందర్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హరివర్ధన్ రెడ్డి, బోర్డు మాజీ ఉపదేక్షురాలు బానుక నర్మద మల్లికార్జున్, ఆరేపల్లి పరశురామ్, ప్రముఖ వ్యాపారవేత్త మేఘ కంపెనీ డైరెక్టర్ బీవీ రెడ్డి, వి.ఆర్ ఆసుపత్రీ ఎండి నందకిషోర్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అంతరం వేదపండితుల ఆశీర్వదం తీసుకున్నారు. ఈ కార్యాక్రమాన్ని తిలకించడానికి భక్తులు పెద సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. అంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించబు అమ్మవారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యాక్రమమంలో ఆలయ కమిటీ సభ్యులు నగేష్, నర్సింగ రావు, కొము రయ్య, శ్రీకాంత్, లక్ష్మణ్, మల్లేష్, సునీల్, శివరాజ్, అనిల్ పాల్గొన్నారు.







# ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావడం పక్కా

- వసంత పంచమిని పురస్కరించుకొని మల్కా కొమరయ్య పార్టీ కార్యాలయం ప్రారంభం..

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని, ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని, పల్లవి మోడల్ స్కూల్ అధినేత, మల్కాజ్ గిరి పార్లమెంటు ఆస్పిరెంట్ అభ్యర్థి మల్కా కొమురయ్య అన్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని, బుధవారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గం మహేంద్ర హిల్స్ లోని, మల్కా కొమురయ్య తన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మల్కా కొమురయ్య మాట్లాడుతూ... దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీ పాలనను కోరుకుంటున్నారని, మరి అదే విధంగా మల్కాజ్ గిరి పార్లమెంటులో కూడా ఈసారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆయన తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ అగ్ర నాయకుల ఫోటోలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# లాస్య నందితకు ఎమ్మెల్యే కేటీఆర్, మర్రి పరామర్శ



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

నల్లగొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలకు గురై, కోలుకుంటున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందితను, మల్కజ్ గిరీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఎమ్మెల్యే నివాసానికి విచ్చేసిన కేటీఆర్ లాస్యనందిత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే లాస్యనందిత త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు. లాస్యనందితను పరామర్శిం చిన వారిలో కేటీఆర్ తో పాటు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సాయన్న కూతుర్లు తదితరులు ఉన్నారు.

# అర్ధరాత్రి యువకుడి హాల్‌చల్..

- పలు వాహనాలు ధ్వంసం..
- పట్టుకున్న పోలీసులు
- యువకుడికి జైలు శిక్ష



**ఫోకస్ న్యూస్: కంటోన్మెంట్, ఓల్డ్ బోయిన్ పల్లి:**

రాత్రి సమయాలలో నిధులలో పార్కు చేసిన వాహనాలను ధ్వంసం చేస్తూ, దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించారు. బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి వివరణ ప్రకారం, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని నివాసముంటున్న బాలాజీ ( 19 ) సంవత్సరాలు కొన్ని రోజులుగా, 119వ డివిజన్ పరిధిలోని ఆర్.ఆర్ నగర్, సమత నగర్ వివిధ కాలనీ బస్తిలలో జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు చేస్తున్నారని, స్థానిక ప్రజల కంప్లైంట్ ఇచ్చిన ఆధారంగా, అర్ధరాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, అనుమాన స్పందనంగా తిరుగుతూ కనిపించిన బాలాజీని పోలీసులు ప్రశ్నించగా, సమాధానం చెప్పకుండా ఉండడంతో, గత రెండు రోజుల క్రితం డివిజన్ లో అర్ధరాత్రి పూట హల్ సేల్ చేసిన వ్యక్తి ఇతనే అని, బోయిన్ పల్లి పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంగా, అతని గుర్తించి అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరిచారు. దీంతో న్యాయస్థానం బాలాజీకి నాలుగు రోజులు శిక్ష విధించింది. పోలీసులు బాలాజీని రిమాండ్ కు తరలించారు.



## ప్రత్యేక పూజలు చేసిన మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు

**మిర్యాలగూడ (నేటి ఫోకస్‌న్యూస్)–ఫిబ్రవరి 14:**

మిర్యాలగూడ మండలం అవంతీపురం నందు గల శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి 44వ శాంతి కళ్యాణ మహోత్సవాలు ఈరోజు ఘనంగా జరిగాయి. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సతీసమేతంగా శాంతి కళ్యాణానికి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ శరత్ బాబు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## మృత్యు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బ్లాక్ కాంగ్రెస్ లీడర్ అర్జున్..

**మాడుగులపల్లి (నేటి ఫోకస్‌న్యూస్)–ఫిబ్రవరి 14:**

మాడ్గులపల్లి మండలం పుచ్చకాయలగూడెం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లింగయ్య అనారోగ్యం తో, స్వర్గస్థులు అయ్యారు వారి పార్థివ దేహానికి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పీ.సీ.సీ డెలిగెట్ చిరుమర్తి కృష్ణయ్య, డీ.సీ.సీ ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, తోపుచర్ల మాజీ సర్పంచ్ యాదయ్య, సైదా నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు నీలం అంజి, పెద్ది బాలకృష్ణ గౌడ్, జోగు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి

- వేసవినీ దృష్టిలో పెట్టుకుని తాగునీటిని వృధాగా వదలకూడదు
- పట్టణంలో చిన్న చిన్న సమస్యలు తక్షణమే పరిష్కారం
- మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహుగౌడ్



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 14:**

నగరంలోని మున్సిపల్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ఆయా వార్డులలో ఉన్న చిన్న చిన్న సమస్యలు ఫిర్యాదులు రాకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది చూసుకోవలసిన బాధ్యత వుందని బుధవారం అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ సూచించారు. డయల్ యువర్ మున్సిపల్ చైర్మన్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తూ, మునిసిపల్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చైర్మన్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో సిబ్బందినీ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సిబ్బంది కృషి చేయాలని చైర్మన్ సూచించారు. పట్టణంలో పెరుగుతున్న కాలనీల సమస్యల దృశ్య ప్రతి ఏరియాకు సీసీ రోడ్స్, డ్రైయిన్లు ఆర్థికపరమైన అంశాలతో కూడినదన్నారు. కాబట్టి ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ సహకారంతో దశలవారీగా పట్టణంలోనీ అన్ని కాలనీలకు సిసిరోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపడతామని డయాల్ యువర్ చైర్మన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. చెత్త బండ్లు అన్ని ప్రాంతాలకు పోవడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, చెత్త బండ్లు ప్రతి ఏరియాకు ప్రతి ఇంటి వద్దకు వెళ్లాలని చెప్పారు. చెత్త బండ్ల డ్రైవర్లు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇతరులకు అప్పజెప్తామని చైర్మన్ హెచ్చరించారు. వార్డు అధికారులు కూడ తమ పరిధిలోని సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించాలని, కార్యాలయం కు ఫిర్యాదులు వచ్చేవరకు చూస్తూ ఊరుకోకూడదని వార్డు అధికారులకు చైర్మన్ కమిషనర్ కు చురకలు అంటించారు. రానున్న వేసవిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండే ప్రమాదం ఉందని, వాటిని దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ తాగునీటిని వృధాగా వదలకూడదని ఇంటి యజమానులు నల్లకు డమ్మీలు బిగించుకోవాలన్నారు. అలాగే ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించటం వలన మానవ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఉపయోగించిన ప్లాస్టిక్ కవర్లు మురికి కాలువల్లో వేయటం వల్ల .. మురికి నీరు కాలువలు నిండుకొనటం వల్ల దుర్వాసన, దోమల సమస్య ఏర్పడుతుందనారు. ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు నిషేధానికి సహకరించాలి కోరారు. చెత్తను కచ్చితంగా చెత్త బండ్ల వారికి ఇవ్వాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌరిశంకర్, రమేష్ రావు, మన్ను పటేల్, అంతటి శివ, శ్రీనివాసులు, నాయకులు ఆకుల వెంకటేష్, చందు మున్సిపల్ పట్టణ ప్రణాళిక విభాగ అధిపతి మనోజ, జూనియర్ అసిస్టెంట్ ఎండి గౌస్, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## హెూంగార్డు నవ కిషోర్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి ఆర్థిక సాయం

**నల్లగొండ (నేటి ఫోకస్‌న్యూస్)–ఫిబ్రవరి 14:**

నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా పనిచేస్తు మర్రిగూడ బైపాస్ వద్ద మంగళవారం బీ.ఆర్.ఎస్ పార్టీ బహిరంగ సభ సందర్భంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెరుగు నవ కిషోర్ కుటుంబానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సీమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేశారు. అతని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం అన్నేపర్తిలోని మెరుగు నవ కిషోర్ పార్థివదేహాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ. 2 లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా జీ.లక్ష్మీనారాయణ ఎస్. సాయి రెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటిఫోకస్ న్యూస్)–చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 14:**

పిఆర్‌టియు తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా సమావేశంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ యుగేం దర్ రెడ్డిలు బుధవారం నాడు ముఖ్య అతిథులుగా హాజరైనారు.. సంఘం పటిస్థత కొరకు సంఘ బాధ్యత ఉన్నవారందరు సభ్యులకు సభ్యత్వం చేయించుటకు ప్రయత్నం చేయాలనీ వారు సుంచించారు. అదేవిధంగా టిఈటి ఉత్తీర్ణత లేకున్నా పదోన్నతులు ఇవ్వాలని, 317 జీవో ద్వారా నష్టం పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయటం ప్రభుత్వంతో చర్చలు జరుగుతుందన్నారు. త్వరలోనే ఉపాధ్యాయులం దరికీ వారి స్థానికతను బట్టి వారు కోరుకునే స్థానాలు ఇవ్వాలని వారు తెలియజేశారని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. వేసవి సెలవు లోపు స్పౌజ్ వారికి బదిలీలు జరుగుతాయన్నారు. ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా తమ సంఘం కృషి చేస్తుందని తెలియజేసినారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించిన అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. జిల్లా నూతన కమిటీ ఎన్నిక 2. సంఘ పటిష్ట కొరకు తీసుకోవాల్సిన చర్యలు.జిల్లా అధ్యక్షులు జి. లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, జిల్లా కోశాధికారి శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అమర్ సింహారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వేణుగోపాల్, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు జ్యోత్స్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందకిషోర్, జిల్లా మహిళా కార్యదర్శి శ్రీవాణి, రాష్ట్ర అసోసియేట్ – అధ్యక్షుడు బురాన్ లు నూతనంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికల కార్యక్రమానికి ఎన్నికల అధికారులు శ్యాంబాబు, మహబూబ్నగర్ జిల్లా ఎన్నికల పరిశీలకులుగా నాగిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహబూబ్నగర్ జిల్లా వ్యవహరించారు.



